దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
సై.దు.మి. రైల్వే యొక్క ఏదంరు ప్రకటనల వివరాలను పరిశీలించండి.

బహిరంగ ఇ-టెండర్ ప్రకటన నం. DRM/ పనులు / BZA/21/2019 తేదీ: 18-09-2019

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు దిగువ పనులకు ప్రతిదానికి ఎదురుగా పేర్కొన్న తేదీన 15.00గం॥ వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.1. టెండరు నం.E-16- నార్త్-2019. పని వివరాలు : పని పేరు : విజయవాడ-విశాఖపట్నం సెక్షన్-రెండు సంవత్సరాల కొరకు Sr.DEN/NORTH/BZA పరిధిలో నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట మరియు తుని సెక్షన్‌లు/ పనులు/SSE క్రింద రోజువారీ నిర్వహణ పనుల కొరకు పికే అప్ ట్రక్‌లు/ వ్యాన్ల ప్రతిపాదిత అద్దెకు. పూర్తి చేయు కాలం : 24 (ఇరవై నాలుగు) నెలలు. టెండరు విలువ : రూ.35,62,269/-. బయానా : రూ. 71,300/- టెండరు డాక్యుమెంటు ధర: రూ. 3,000/-. ముగింపు తేదీ: 11-10-2019.

క్ర.సం.2. టెండరు నం.E-17- నార్త్-2019. పని వివరాలు : పని పేరు : SW-1 : విజయవాడ- విశాఖపట్నం సెక్షన్ సామర్లకోట బ్రిడ్జిలు నంబర్లు. 423DN, 425DN, 431DN, 435DN, 443DN & 450DN (ఆరు బ్రిడ్జిలు)-6 తగిన స్లైజులో కొత్త RCC బాక్స్‌లతో RS స్లాబ్‌లు/ పైప్ కల్వర్టులు/ప్రస్తుతం ఉన్న పాత స్టోన్ మాసనరీ బ్రిడ్జి పునఃస్థాపన SW II : విజయవాడ-విశాఖపట్నం సెక్షన్-బ్రిడ్జి నంబర్లు- 471UP, 479DN. 483UP, 669, 672, 565 DN&568 (ఏడు బ్రిడ్జిలు) -7 తగిన స్లైజులో కొత్త RCC బాక్స్‌లతో RS స్లాబ్‌లు/పైప్ కల్వర్ట్‌లు/ప్రస్తుతం వున్న పాత స్టోన్ మాసనరీ బ్రిడ్జి పునఃస్థాపన SW-III. ADEN/ తుని సబ్ డివిజన్ క్రింద SSE/P.Way తుని సెక్షన్‌లో (ఇటీవల బ్రీచ్‌ల లొకేషన్) కి.మీ 723/2-4, 723/32-34 మరియు 726/18-10 వద్ద వాటర్ మార్గం పెంపుకు RCC బాక్స్‌తో బ్రిడ్జి నంబర్లు 660, 662, 667 (పైప్ కల్వర్టులు) పునఃస్థాపన. పూర్తి చేయు కాలం : 12 (పన్నెండు) నెలలు. టెండరు విలువ : రూ.3,40,14,373/-. బయానా : రూ. 3,20,100/- టెండరు డాక్యుమెంటు ధర: రూ. 10,000/-. ముగింపు తేదీ: 11-10-2019.

క్ర.సం.3. టెండరు నం.E-18- నార్త్-2019. పని వివరాలు : పని పేరు : విజయవాడ డివిజన్- విజయవాడ డివిజన్‌లో Sr.DEN/ నార్త్/BZA పరిధి క్రింద నాన్-ఇంటర్ లాక్డ్ LCS (21 నం) వద్ద ఆటో PN సిస్టం మరియు స్మార్ట్ రియల్ టైంగేట్ పొజిషన్ ఏర్పాటు. పూర్తి చేయు కాలం : 6 (ఆరు) నెలలు. టెండరు విలువ : రూ.22,12,500/-. బయానా : రూ. 44,300/- టెండరు డాక్యుమెంటు ధర: రూ. 3,000/-. ముగింపు తేదీ: 18-10-2019.

క్ర.సం.4. టెండరు నం.E-19- నార్త్-2019. పని వివరాలు : పని పేరు : విజయవాడ డివిజన్ యొక్క Sr.DEN/నార్త్/BZA, DEN/ సౌత్/BZA మరియు DEN/ఈస్ట్/BZA సెక్షన్‌లో మొత్తం 5నం. ట్రాక్ బేస్డ్ వే ఫ్రెడ్ లూబ్రికేటర్స్ (ఎలక్ట్రానిక్ టైప్-4 నం. సోలార్ పవర్-1 నం) మొత్తం : 5 నం. సరఫరా, స్థాపన ప్రారంభం మరియు నిర్వహణ. పూర్తి చేయు కాలం : 3 (మూడు) నెలలు. టెండరు విలువ : రూ.26,43,000/-. బయానా : రూ. 52,900/- టెండరు డాక్యుమెంటు ధర: రూ. 3,000/-. ముగింపు తేదీ: 18-10-2019.

క్ర.సం.5. టెండరు నం.E-11- సౌత్-2019. పని వివరాలు : పని పేరు : విజయవాడ డివిజన్- విజయవాడ డివిజన్‌లో DEN/ సౌత్/ BZA పరిధి క్రింద స్మార్ట్ రియల్ టైం గేట్ పొజిషన్ మరియు ఆటో PN సిస్టం ఏర్పాటు. పూర్తి చేయు కాలం : 6 (ఆరు) నెలలు. టెండరు విలువ : రూ.18,06,250/-. బయానా : రూ. 36,100/- టెండరు డాక్యుమెంటు ధర: రూ. 2,000/-. ముగింపు తేదీ: 16-10-2019.

క్ర.సం.6. టెండరు నం.E-20- సెంట్రల్-2019. పని వివరాలు : పని పేరు : విజయవాడ డివిజన్‌లో DEN/సెంట్రల్/BZA పరిధి క్రింద నాన్-ఇంటర్ లాక్డ్ LCS (22 నం) వద్ద స్మార్ట్ రియల్ టైం గేటు పొజిషన్ మరియు ఆటో PN సిస్టం ఏర్పాటు. పూర్తి చేయు కాలం : 6 (ఆరు) నెలలు. టెండరు విలువ : రూ.22,93,750/-. బయానా : రూ. 45,900/- టెండరు డాక్యుమెంటు ధర: రూ.3,000/-. ముగింపు తేదీ: 16-10-2019.

క్ర.సం.7. టెండరు నం.E-21- సెంట్రల్-2019. పని వివరాలు : పని పేరు : విజయవాడ డివిజన్‌లో DEN/సెంట్రల్/BZA పరిధిలో మొత్తం-5 నం. ట్రాక్ ఆధారిత వే ఫ్రెడ్ లూబ్రికేటర్స్ (ఎలక్ట్రానిక్ టైప్-4 నం, సోలార్ పవర్-1 నం) ట్రాక్ ఆధారిత వే ఫ్రెడ్ టాబ్రికేటర్స్ సరఫరా, స్థాపన, ప్రారంభించుట మరియు నిర్వహణ. పూర్తి చేయు కాలం : 3 (మూడు) నెలలు. టెండరు విలువ : రూ 26,43,000/-. బయానా : రూ. 52,900/- టెండరు డాక్యుమెంటు ధర: రూ.3,000/-. ముగింపు తేదీ: 16-10-2019.

క్ర.సం.8. టెండరు నం.E-20- ఈస్ట్-2019. పని వివరాలు : పని పేరు : విజయవాడ - రెండు సంవత్సరాల కాలానికి DEN/ఈస్ట్/ BZA వరిధి యొక్క SSES/వనులు/ విజయవాడ, ఈస్ట్, పాటరింగ్/ విజయవాడ మరియు SSE/ వనులు/ గుడివాడ క్రింద పనుల నిర్వహణ కొరకు మల్టీ యుటిలిటీ రోడ్డు వాహనాన్ని అద్దెకు తీసుకొనుట. పూర్తి చేయు కాలం : 24 (ఇరవై నాలుగు) నెలలు. టెండరు విలువ : రూ 25,65,521/-. బయానా : రూ. 51,300/- టెండరు డాక్యుమెంటు ధర: రూ.3,000/-. ముగింపు తేదీ: 16-10-2019.

క్ర.సం.9. టెండరు నం.E-21- ఈస్ట్-2019. పని వివరాలు : పని పేరు : విజయవాడ డివిజన్- విజయవాడ డివిజన్‌లో DEN/ఈస్ట్/ BZA వరిధిలో విజయవాడ-బీమవరం-నిడదవోలు- నర్సాపూర్ సెక్షన్‌లో నాన్-ఇంటర్ లాక్డ్ LCS వద్ద ఆటో PN సిస్టం మరియు స్మార్ట్ రియల్ టైంగేట్ పొజిషన్ ఏర్పాటు. పూర్తి చేయు కాలం : 6 (ఆరు) నెలలు. టెండరు విలువ : రూ 44,18,750/-. బయానా : రూ.88,400/- టెండరు డాక్యుమెంటు ధర: రూ.3,000/-. ముగింపు తేదీ: 16-10-2019.

క్ర.సం.11. టెండరు నం.E-23- ఈస్ట్-2019. పని వివరాలు : పని పేరు : విజయవాడ-రెండు సంవత్సరాల కొరకు విజయవాడ వద్ద సబార్డినేట్ రెస్ట్ హౌస్ మరియు ఆఫీసర్ రెస్ట్ హౌస్‌కు నిర్వహణ సర్వీస్‌లు మరియు హౌస్‌కీపింగ్ ఏర్పాటు.పూర్తి చేయు కాలం : 24 (ఇరవై నాలుగు) నెలలు. టెండరు విలువ : రూ 85,64,722/-. బయానా : రూ.1,71,300/- టెండరు డాక్యుమెంటు ధర: రూ.5,000/-. ముగింపు తేదీ: 18-10-2019.

i) ఏ టెండరు నవరణ/మార్పులయినా గుర్తించటానికి ఆగోరు టెండరుదారులు టెండరు ముగింపు తేదీకి ముందుగా వెబ్‌సైట్ 'www.ireps.gov.in' దర్శించవలసినదిగా సూచన.

"www.ireps.gov.in" మా సైట్‌ను దర్శించండి.

డివిజినల్ రైల్వే మేనేజర్ (పనులు), విజయవాడ.

పంచాయతీ ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు

హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాత వార్త: గ్రామ పంచాయతీ ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తూ పంచాయతీరాజ్ ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం జి.ఓ నెంబరు 48ని పంచాయతీరాజ్ శాఖ జారీ చేసింది. మార్గదర్శకాల కోసం జిఒ నెంబరు.50ని జారీ చేసింది. సవరణ చట్టం సెక్షన్ 37, సబ్‌సెక్షన్ 6 ప్రకారం పంచాయతీల వివాదాల అప్పీల్స్‌ను విచారించి తీర్పు చెప్పనున్న ప్రభుత్వం, చైర్మన్ ఇద్దరు సభ్యులతో ట్రిబ్యునల్ ఏర్పాటు, చైర్మన్, ఇతర సభ్యులు కాల వ్యవధిని మూడేళ్లుగా నిర్ణయించింది.

టెండరు ప్రకటన

Sr.DEE/M/HYB వారు భారత రాష్ట్రపతి తరపున టెండరు నం. 37-TrD-19-20, 38-PA-19-20 & 39-PA-19-20- Sr. DEE-M-HYB కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు. ముగింపు తేదీ: 09-10-2019, 15.00గం. ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే బిడ్డర్లు తమ ఒరిజినల్/నవరించిన బిడ్స్‌ను దాఖలు చేయవలెను. ఈ టెండరుకై మాన్యువల్ ఆఫర్లు అంగీకరించబడవు మరియు ఏదైనా స్వీకరించిన ఇలాంటి మాన్యువల్ ఆఫరు తిరస్కరించబడును.

క్ర.సం.1. పని వివరణ: టెండరు నం. 37-TrD-19-20-Sr.DEE- M-HYB- హైదరాబాద్ డివిజన్: కాదిగూడ వద్ద 8 ఫీలర్ టవర్ కార్ కొరకు కొత్త OHE టవర్ కారు షెడ్డు ఏర్పాటు విద్యుత్ ఏర్పాట్లు. నుమారు విలువ : రూ.10,78,098/-, బయానా : రూ. 21,600/- పూర్తి చేయు కాలం: 6 నెలలు ముగింపు తేదీ: 09-10-2019.

క్ర.సం.2. పని వివరణ: టెండరు నం. 38-PA-20-Sr.DEE- M-HYB-(i) నిజామాబాద్: విద్యుత్ ఏర్పాట్లు - దాదీ- మరియు వాటర్ పెడెస్టల్స్, షూట్ ఫారం ఉపరితలానికి అభివృద్ధి మరియు పూర్తి పొదవున షూట్ ఫారం కొరకు COP ఏర్పాటు. (ii) SC-MUE: నిజామాబాద్: విద్యుత్ ఏర్పాట్లు- NZB స్టేషను వద్ద సర్యుల్లేషన్ ఏరియాలోనికి పుట్ ఓవర్ బ్రిడ్జి విస్తరణ (iii) విద్యుత్ ఏర్పాట్లు - ఇందల్వాయి స్టేషను వద్ద పుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు మరియు హై లెవెల్ ప్లాట్ ఫారానికి ప్లాట్ ఫారం నం. 2 పెంపుదల. నుమారు విలువ : రూ.32,05,317/-, బయానా : రూ. 64,100/- పూర్తి చేయు కాలం: 9 నెలలు ముగింపు తేదీ: 09-10-2019.

క్ర.సం.3. పని వివరణ: టెండరు నం. 39-PA-19-20-Sr.DEE- M-HYB. సీతాఫల్‌మండి రైల్వే స్టేషను వద్ద 3 లిఫ్ట్‌ల ఏర్పాటు. నుమారు విలువ : రూ. 28,88,190/-, బయానా : రూ. 57,800/- పూర్తి చేయు కాలం: 6 నెలలు ముగింపు తేదీ: 09-10-2019.

వెబ్ సైట్ వివరాలు : www.ireps.gov.in

టెండరు పూర్తి వివరాలు గల నోటీసు బోర్డు ఉంపు ప్రదేశం: Sr.DEE/M/HYB కార్యాలయం, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్- 500071.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ హైదరాబాద్.

టెండర్ ప్రకటన నం. C/C/210/ STBA/I/2017. తేదీ: 17-09-2019

దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ యొక్క వివిధ ప్రదేశాల వద్ద స్టేషన్ టికెట్ బుకింగ్ ఏజెంట్లు (STBAs) నియామకం కొరకు టెండరు కోరబడుచున్నది.

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే వారు మూడు (3) సంవత్సరాల కాలానికి కమీషన్ వద్దతిపై అన్‌రిజర్వ్‌డ్ టికెటింగ్ సిస్టం (UTS) ద్వారా అన్‌రిజర్వ్‌డ్/జనరల్ టిక్కెట్లు జారీ కొరకు సికింద్రాబాద్ డివిజన్ యొక్క 'E' కేటగిరి 28 (ఇరవై ఎనిమిది) స్టేషన్ల వద్ద స్టేషన్ టికెట్ బుకింగ్ ఏజెంట్స్ (STBAs) నియామకం కొరకు సీల్డ్ టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం.1. పని వివరణ: ప్రస్తుత కౌంటర్ నుండి అన్‌రిజర్వ్‌డ్ టిక్కెట్లు జారీ కొరకు మూడు సంవత్సరాల కాలానికి కమీషన్ వద్దతిపై స్టేషన్ టికెట్ బుకింగ్ ఏజెంటు నియామకం. టెండరు కాలం : మూడు (03) సంవత్సరాలు. బయానా : రూ. 2,000/- టెండరు ఫారం ధర: ఉచితం.

దరఖాస్తు ఫారం, అర్హతా ప్రమాణాలు మరియు ఇతర వివరాలను వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

దరఖాస్తు దాఖలు కొరకు చివరి తేదీ: 18-10-2019, 15.00గం. టెండర్లు తెరచునది : 18-10-2019, 15.30గం.లకు.

18-10-2019, 15.00గం. లేదా ఆలోగా బయానాతో పాటు టెండరు బాలు, హైదరాబాద్ డివిజన్ కాంపౌండ్, సికింద్రాబాద్-500071లో ఉంచిన సీల్డ్ టెండరు బాక్స్‌లో సీల్డ్ టెండర్ ఫారాలను వేయవలెను.

ఆలస్యం అయినట్లేట్ దరఖాస్తులు అంగీకరించబడవు. అంతే కాక, ఏ కారణము తెలుపకనే ప్రతి దరఖాస్తు లేదా దేనినైనా అంగీకరించు లేదా తిరస్కరించు హక్కు రైల్వే అడ్మినిస్ట్రేషన్‌కు కలదు, వారిదే అంతిమ నిర్ణయం.

తదుపరి వివరాలకై, ఏదైనా పని రోజున దిగువ సంతకందారు కార్యాలయంలో సంప్రదించవచ్చును.

సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజరు, సికింద్రాబాద్.

టెండర్ ప్రకటన నం. C/C/37/బీజిగ్/ SLR/2019-20/2. తేదీ: 17-09-2019

పార్సల్స్ రవాణా కొరకు SLR స్పేస్ లీజింగ్ కొరకు బహిరంగ టెండర్లు

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే వారు దక్షిణ మధ్య రైల్వే వెబ్‌సైట్‌లో నూచించిన రైళ్ళలో పార్సిల్స్ రవాణా కొరకు 5(ఐదు) సంవత్సరాల కాలానికి SLRs లో 4 టన్నుల స్పేస్ లీజింగ్ కొరకు సీల్డ్ టెండర్లు కోరుచున్నారు.

టెండరు షెడ్యూలు : టెండరు డాక్యుమెంట్ల జారీ చివరి తేదీ: సమయం : 17.00గం. తేదీ: 24.10.2019.

టెండరు షెడ్యూలు : టెండరు డాక్యుమెంట్ల దాఖలు చివరి తేదీ, సమయం: 15.00గం. తేదీ: 25.10.2019.

టెండరు షెడ్యూలు : టెండర్లు తెరచునది సమయం : 15.30గం. తేదీ: 25.10.2019.

ఏవైనా సందేహాలు/స్పష్టీకరణలకై దిగువ సంతకందారు కార్యాలయంలో సంప్రదించండి.

రైళ్ళ వివరాలు మరియు నియమ నిబంధనలతో పాటు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు టెండరు ప్రకటన గురించి సంబంధిత సమాచారం మా వెబ్‌సైట్ వద్ద http://www.scr.indianrailways.gov.in ను చూడవచ్చును.

సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజరు, సికింద్రాబాద్.

A 1534

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.

వైద్య, ఆరోగ్య శాఖలో నిధుల కొరత లేదు

● విష జ్వరాలపై రాజకీయం చేస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు : మంత్రి ఈటల

హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త: వైద్య, ఆరోగ్య శాఖలో నిధులకు ఎలాంటి సమస్య లేదనీ, అవసరాన్ని బట్టి ఖర్చు చేస్తున్నామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో విష జ్వరాలను కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజకీయం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. అయితే, ప్రభుత్వం చెబుతున్నవన్నీ గొప్పలేననీ, వైద్య, ఆరోగ్య శాఖకు ప్రభు త్వం బడ్జెట్‌లో రూ.కోట్లు కేటాయించినా విడుదల మాత్రం సున్నాగా ఉందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క విమర్శించారు. గురువారం అసెంబ్లీలో పద్దులపై చర్చ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖపై మంత్రి ఈటల రాజేం దర్ సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత ప్రభుత్వం మానవతాదృక్పదంతో ఆలోచించి వైద్య రంగానికి బడ్జెట్‌ను పెంచిందన్నారు. ప్రస్తుతం ఆసుపత్రులకు రోగుల తాకిడి పెరిగిందనీ, ఒక్కో బెడ్‌పై ఇద్దరు రోగులున్నారంటే వారికి ప్రభుత్వం వైద్యంపై ఏర్పడ్డ నమ్మకానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో విష జ్వరాలు ప్రబలిన సమయంలో కాంగ్రెస్ నేతలు ఆసుపత్రుల సందర్శన పేరుతో ప్రజల్లో భయాందోళనలు రేకెత్తిం చేందుకు ప్రయత్నించారని విమర్శించారు. మంత్రిగా తాను, అధికారులు కలసి రాష్ట్రంలోని అన్ని ప్రధాన ఆసుపత్రులు తిరిగామనీ, మీ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను భయభ్రాంతులకు గురి చేయొద్దని సూచించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల కారణంగా ప్రజలు రూ.లక్షలు తగలేసి ప్రైవేటు ఆసుపత్రులలో డెంగీ పేరుతో చికిత్సలు తీసుకున్నారని ఆరోపించారు. విష జ్వరాలన్నీ డెంగ్యూ కాదని తాము ప్రజలకు వివరించే ప్రయత్నం చేశామన్నారు. విష జ్వరాలకు చికిత్స అందించేందుకు అన్ని ప్రధాన ఆసుపత్రులలో ఓపి కౌంటర్లు పెంచామనీ, సాయంత్రం వేళల్లో సైతం ఆసుపత్రులను తెరిచే ఉంచామనీ వైద్యుల సెలవులు రద్దు చేశామన్నారు. రాబోయే రోజుల్లో జ్వరాలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తూ ప్రజలు పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో 17 వేలు ఉన్న పడకల సంఖ్యను టీఆర్ఎస్ హయంలో 22 వేలకు పెంచామనీ, రెండు మెడికల్ కళాశాలలు ఉంటే వాటిని 6కు పెంచామనీ, తెలంగాణలో ఒక్కో మెడికల్ కళాశాల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితో సమానమని పేర్కొన్నారు. ఆసుపత్రులలో వైద్యుల కొరత లేకుండా 796 అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ ఖాళీలను భర్తీ చేశామని తెలిపారు. కాగా, మంత్రి సమాధానంపై సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మంత్రితో పాటు తాము కూడా రాష్ట్రంలోని ప్రధాన ఆసుపత్రులు తిరిగామనీ, మందులు, బెడ్ల కొరతతో ప్రజలు పడ్డ బాధలను స్వయంగా పరిశీలించామన్నారు. ఓపి సమయాన్ని పెంచడం గొప్ప విషయం కాదనీ, ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలు ఏ విధంగా అందుతున్నాయో మంత్రి గుండె మీద చేతులు వేసుకుని చెప్పాలని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం 2016-17 బడ్జెట్‌లో మందుల కోసం రూ. 30 కోట్లు కేటాయించి కనీసం రూ. 15 కోట్లు కూడా విడుదల చేయలేదని విమర్శించారు. ఆ తరువాతి సంవత్సరాలలో అసలు కేటాయింపులే చేయలేదని పేర్కొన్నారు. దీనిపై తిరిగి మంత్రి ఈటల సమాధానమిస్తూ బడ్జెట్‌లో కేటాయింపులకు నిధుల విడుదలకు సంబంధం లేదనీ, అవసరాన్ని బట్టి, పరిస్థితిని బట్టి నిధులు విడుదల చేస్తామన్నారు. కేవలం కేసీఆర్ కిట్ కోసమే ఇప్పటి వరకు రూ. 731 కోట్లను ఖర్చు చేశామనీ, మాతా శిశు సంరక్షణ వంటి పథకాలకు నిధులు ఎప్పుడూ విడుదల అవుతూనే ఉంటాయని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

భారీగా పెరిగిన ఉల్లి ధరలు

హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉల్లి ధరలు భారీగా పెరిగాయి. రెండు రాష్ట్రాల్లోనూ క్వింటాల్ ఉల్లి 4,500 రూపాయల వరకూ ధర పలికింది. నాలుగు రోజుల క్రితం వరకూ క్వింటాల్ ఉల్లి ధర 3,200 రూపాయల నుండి 3,600 రూపాయల వరకూ పలికింది. గురువారం ఇది 4,500 రూపాయలకు చేరుకుంది. హైదరాబాద్ నగరంలో మూడు రోజుల ముందు వరకూ కిలో 25 రూపాయలు ఉండగా గురువారం నాటికి అది రెట్టింపు అయ్యింది. కిలో ఉల్లిగడ్డలు 50 నుండి 60 రూపాయల వరకూ ధర పెరిగింది. దిగుబడి తగ్గడంతో ఉల్లి ధరలు పెరిగాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు ఉల్లిగడ్డ సరఫరా అవుతోంది. ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల్లో ఇటీవల వర్షాలు కురియడంతో నీట మునిగి ఉల్లి పంట పాడైంది. పలు ప్రాంతాల్లో ఉల్లిగడ్డలు కుళ్లిపోయాయి. ఈ కారణంగా హైదరాబాద్ నగానికి ఉల్లి దిగుమతి భారీగా తగ్గిం ది. సాధారణంగా హైదరాబాద్ నగరానికి రోజుకు 75 నుండి 150 లారీల ఉల్లిగడ్డ దిగుమతి అవు తుండగా, ప్రస్తుతం 30 నుండి 40 లారీలకు అది పరిమితం అయ్యింది. దీంతో ఉల్లి కొరత ఏర్పడింది. ఈ క్రమంలో ఉల్లి ధరలు ఒక్కసారిగా పెరిగా యి. హోల్‌సేల్ వ్యాపారులతోపాటు, రిటైల్ వ్యాపారులుమరికొంత ధరలుపెంచి అమ్ముతున్నారు.

ప్రతి జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ స్థాయి స్టేడియంలు

క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నది తెలంగాణ ప్రభుత్వమే: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రతీ జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ స్థాయి స్టేడియాల నిర్మాణం ప్రభుత్వ లక్ష్యమని క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి వి.శ్రీనివాసగౌడ్ తెలిపారు. సెట్విన్ పథకం ద్వారా ప్రతీ నియోజకవర్గంలో 1000 మంది యువకులకు ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. గురువారం అసెంబ్లీలో బడ్జెట్ పద్దుపై చర్చలో భాగంగా క్రీడా, యువజన సర్వీసుల శాఖపై మంత్రి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో క్రీడాకారులను అందరికంటే ఎక్కువగా ప్రోత్సహిస్తున్నది తెలంగాణ ప్రభుత్వమేనన్నారు. ఈ కారణంగానే పుల్లెల గోపీచంద్, పీవీ సింధు, సానియా మీర్జా, కశ్యప్, సిక్కిరెడ్డి వంటి క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంను పీపీపీ పద్ధతిలో అంతర్జాతీయ స్థాయిలో ఆధునీకరించాలన్నది సీఎం కేసీఆర్ ఉద్దేశ్యమనీ, దీనికి సంబంధించి త్వరలోనే కార్యాచరణ చేపట్టనున్నట్లు చెప్పారు. అలాగే, ప్రతీ నియోజకవర్గ కేంద్రంలోనూ స్టేడియంల నిర్మాణం జరుపుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రస్తుతం 75 నియోజకవర్గాలలో స్టేడియాల నిర్మాణం చివరి దశకు చేరుకుందన్నారు. తెలంగాణ తరఫున ప్రాతినిధ్యం వహించి అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులను ప్రభుత్వం ఆర్థికంగా పెద్ద మొత్తంలో సహాయం అందిస్తున్నదన్నారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకు రూ. 36 కోట్ల 88 లక్షలు ఖర్చు చేసినట్లు చెప్పారు.

క్రీడల పట్ల అధికారుల నిర్లక్ష్యం: ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

క్రీడల పట్ల ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తున్నా వాటి పట్ల అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని టిఆర్ఎస్ ఎమ్మెల్యే బి మల్లయ్యయాదవ్ విమర్శించారు. ఇతర రంగాలతోపాటు, క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. శాసనసభలో గురువారం పద్దులపై ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చే క్రీడలను పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాల్లో వ్యాయామ ఉపాధ్యాయులు లేరని, ఆట స్థలాలు లేవని చెప్పారు. ఆరోగ్యకరంగా విద్యార్థులు ఉంటేనే మంచి ఫలితాలు వాస్తాయని తెలిపారు. ఆరోగ్యమే సంపద అని, నేటి విద్యార్థులు విద్యలోనే మునిగిపోతూ, క్రీడలను విస్మరిస్తున్నారని పేర్కొన్నారు. మరోపక్క కార్పొరేట్ కళాశాల్లో క్రీడలను పూర్తిగా వదలివేశారని వెల్లడించారు. ప్రభుత్వం క్రీడలకు ప్రోత్సాహం ఇస్తున్నా అందుకు అనుగుణంగా అధికారులు వ్యవహరించడం లేదని తెలిపారు.

తెలంగాణ ఇప్పుడే పుట్టిన చంటి బిడ్డ
గవర్నర్ తమిళిసై

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి / హైదరాబాద్, సెప్టెంబరు19: తెలంగాణ రాష్ట్రం ఇప్పుడే పుట్టిన చంటి బిడ్డ లాంటిది, స్వతహాగా గైనకాలజిస్టునైన తనకు ఆ బిడ్డని ఎలా పెంచాలో తెలుసునని గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ అన్నారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ పాలకమండలి సభ్యులు రాజ్‌భవన్‌లో గురువారంనాడు ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి నాతోపాటు ప్రజలందరూ సమష్టిగా కృషి చేయాలని ఆమె కోరారు. స్వతహాగా డాక్టరైన తనకు చంటిబిడ్డ లాంటి తెలంగాణ రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి పథంలో నడిపించాలనే విషయం తెలుసునని, అందుకు అన్నివర్గాల ప్రజలు కృషి చేయాలని ఆమె కోరారు. తెలంగాణ ప్రజలు చాలా మంచివాళ్లమని ఆమె అభిప్రాయపడ్డారు.

క్రెడాయ్ తెలంగాణ నూతన కార్యవర్గం

హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త: కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) తెలంగాణ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. 2019 నుంచి 2021వ సంవత్సరం వరకు వీరు పదవిలో ఉండనున్నారు. చైర్మన్‌గా శ్రీరాంరెడ్డి, అధ్యక్షునిగా సిహెచ్ రాంచంద్రారెడ్డి, ప్రసిడెంట్ ఎలక్టర్‌గా మురళీకృష్ణారెడ్డి, సెక్రటరీగా ప్రేమ్‌సాగర్ రెడ్డి, వైస్ ప్రసిడెంట్లగా ఇంద్రసేనారెడ్డి, జగన్‌మోహన్, అజయ్‌కుమార్, మధుసూదన్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా సైదేశ్వరరావు, గోపాల్ పంచారియా, పల్లెర్ల రాజయ్య, ట్రెజరర్‌గా పాండురంగారెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ రాంరెడ్డి మాట్లాడుతూ2014లో తెలంగాణ ఏర్పడిన తరువాత ఆసక్తికరమైన రియల్‌ఎస్టేట్ ప్రయాణం చేస్తున్నామన్నారు. మిగిలిన ప్రాంతాలలో వెనుకబడి ఉన్నప్పటికీ తెలంగాణ అనువైన విధానాల వల్ల ముందుకు వెళ్తున్నామన్నారు. రేరా, జిఎస్‌టి అవగాహన కార్యక్రమాలలో రాష్ట్రంలో 11 చాప్టర్లను నిర్వహించారు. అధ్యక్షులు రాంచంద్రారెడ్డి ఏజెండా గురించి వివరించారు.

యురేనియం తవ్వకాలపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19, ప్రభాతవార్త: 2009లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ప్పుడే యురేనియం తవ్వకాలకు అనుమతిచ్చిందని, ఇప్పుడు ఈ అంశంపై అవకాశవాద రాజకీయం చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి జి. కిషన్‌రెడ్డి మండిపడ్డారు. యురేనియం అన్వేషణకు